ఆన్‌లైన్‌లో హెచ్‌టి లైన్ల సర్వీసు సేవలు

• పారదర్శకం, వేగవంతంగా అందనున్న సేవలు • ఎస్‌పిడిసిఎల్ కార్యాలయంలో ఆన్‌లైన్ పోర్టల్‌ను ఆవిష్కరించిన డిప్యూటి సిఎం భట్టి

మన తెలంగాణ/హైదరాబాద్ : హెచ్‌టి లైన్ల (హెటెన్షన్ లైన్లు) తరలింపు సేవలు, డిస్కం, ట్రాన్స్‌కోల మధ్య కార్యకలపాలు ఇక నుంచి ఆన్‌లైన్‌లో అందుబాటులోకి రానున్నాయి. ఈసేవలకు సంబంధించిన ఆన్‌లైన్ పోర్టల్‌ను బుదవారం బుధవారం హైదరాబాద్ మింట్ కంపౌండ్ పరిధిలోని టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ (దక్షణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ)ప్రధాన కార్యాలయంలో ఈ పోర్టల్‌ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యుత్తు శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్విచ్ ఆన్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. తాజా పోర్టల్ ద్వారా ఇక నుంచి వినియోగదారులకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందనున్నాయి. కొత్తగా తీసుకువచ్చిన ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా వినియోగదారులు ఇంటి నుంచి విద్యుత్తు సేవలు పొందవచ్చని వివరించారు. ఈ హెచ్‌టి (132, 220, 400 కెవి కొత్త సర్వీసులను, 11 కెవి,/ 33 కెవి కొత్త సర్వీసులను, ఈహెచ్‌టి / హెచ్‌టి) సర్వీసులను దారి మళ్లింపులకు గతంలో మాధిరిగా కార్యాలయాలు చుట్టు తిరగకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే నిర్ణిత సమయంలోగా విద్యుత్తు అధికారులు ఆ దరఖాస్తును పరిశీలించి ఏలాంటి ఆలసత్వం ప్రదర్శించకుండ వేగవంతంగా సేవలు అందించే విధంగా ఈ సాఫ్ట్‌వేర్ రూపొందించినట్టు వివరించారు.ఈ సేవల కోసం ఆన్‌లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకున్న వినియోగదారుడతన పని ఎక్కడి వరకు వచ్చింది, మరి ఇంక ఎంత కాలంలో పరిష్కారం కానుంది, ఏ రోజుకు ఆరోజు పురోగతి గురించి తెలుసుకునే వీలు ఈ పోర్టల్ ద్వారా లభిస్తుంది. అదే విధంగా శాఖ సిబ్బందితో పాటు ఉన్నతాధికారులు దరఖాస్తుల ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో ప్రత్యక్ష పర్యవేక్షణకు ఈ పోర్టల్ ఉపకరిస్తుందన్నారు.విద్యుత్‌సంస్థలకు చెందిన వెబ్‌సైట్‌లో తెలంగాణ ట్రాన్స్‌కో (www.tstransco.in) ,దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ (www.tssouthernpower.com), ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ (www.tsnpdcl.in) ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొని విద్యుత్తు లైన్ల తరలింపు, కొత్త సర్వీసు కనెక్షన్లు, మళ్లింపు ప్రక్రియను వినియోగదారులు సద్వినియోగం చేసుకోగలరని కోరారు. డిస్కంలు, ట్రాన్స్‌కోల మధ్య నిత్యం పెద్ద సంఖ్యలో లావాదేవీలు జరుగుతాయి. ఇక నుంచి ఈ కార్యకలపాలు అన్ని ఆన్లైన్ పోర్టల్ ద్వారా నిర్వహిస్తారని తెలిపారు. దీంతో ట్రాన్స్‌కో లోని హెచ్‌టి లైన్ల తరలింపు, హెచ్‌టి సేవలు పారదర్శకంగా నిర్వహించడంతో పాటు సేవల్లో వేగం కనిపిస్తుందన్నారు. ఈ సాఫ్ట్‌వేర్‌ను రూపొందించిన ఎస్‌పిడిసిఎల్ ఐటి అధికారులైన వట్టికొండ శివాజీ (సిజిఎం), బండారి మురళికృష్ణ పి.ఎ. జ్యోతిర్మయి, సిహెచ్. రమశ్రీ, పి. అశోక్, డి. రాధిక, కె.రఘు కిరణ్, ఈ. లక్ష్మి నారయణ, సాయికిరణ్, ట్రాన్స్‌కో ఎస్ఇ రాజ్యలక్ష్మి ఇతర అధికారులను ఈ సందర్భంగా డిప్యూటి సీఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇందన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సయ్యద్ ముర్తుజా అలీ రిజ్వీ,ఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ పూరూఖీ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా వినియోగదారులకు లభించే సేవలు ఇవే...

వినియోగదారులు తమ దరఖాస్తును ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చు.సింగిల్ విండో విధానం ద్వారా అన్ని రకాలైన అనుమతులు తీసుకొని అధికారులు దరఖాస్తును వేగవంతంగా ప్రక్రియను పూర్తి చేస్తారు.వినియోగదారులు ఆన్‌లైన్‌లోనే తమ దరఖాస్తు స్టేటస్‌ను చూసుకోవచ్చు. అదే విధంగా వినియోగదారులు డిస్కం కార్యాలయానికి వెళ్ళకుండా ఆన్‌లైన్‌లోనే సంబంధిత ఫీజు చెల్లించవచ్చు. డిస్కం అధికారులు వినియోగదారునితో నిరంతరం అందుబాటులో ఉండి దరఖాస్తు చేసుకున్న సేవకు సంబంధిచిన స్టేటస్ వివరాలను కమ్యూనికేషన్ చేస్తారు. విద్యుత్తు సంస్థలు వేగవంతమైన పరిపాలన కోసం ఇంటర్నల్ స్టాండెడ్ ఆఫ్ పెర్మాఫార్మన్సీ విధించారు. దీంతో ఉద్యోగస్తులలో అవెర్నెస్ వచ్చి వారు పనిని నిర్దేశించిన సమయంలోనే పూర్తి చేస్తారు.పాత విధానంలో వినియోగదారుడు బౌతికంగా విద్యుత్తు సంస్థల చుట్టూ తిరగాల్సి వచ్చేది.ఈ విధానంతో విద్యుత్ సంస్థలు వినియోగదారుడినికి త్వరిత గతిన సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

ప్రతి గ్యారంటీని అమలు చేస్తాం

• ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూ ఒక్కో పథకాన్ని అమలు చేస్తున్నాం : మంత్రి సీతక్క

మన తెలంగాణ/ములుగు జిల్లా ప్రతినిధి : రాష్ట్ర ప్రజలకు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తాము ఇచ్చిన ప్రతి హామీ, అభయహస్తం గ్యారెంటీ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని సఫాయి కాలనీలో బుధవారం గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు జీరో బిల్లులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మరో రెండు గ్యారెంటీ పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, 200 యూనిట్ల వరకు గృహ వినియోగానికి ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాల అమలును ప్రారంభించామని అన్నారు. అంతకుముందు ప్రకటించిన మహాలక్ష్మి ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం ద్వారా వేలమందికి లబ్ధి చేకూరుతోందని అన్నారు. గత ప్రభుత్వం అవలంబించిన విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బతిందని, దానిని సరిచేస్తూ ఒక్కో పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్, డిఇ నాగేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కొవాలెంట్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం

• కార్మికుడి మృతి, ముగ్గురి పరిస్థితి విషమం • మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఎంఆర్‌పిఎస్ ధర్నా

వినోద్ కుమార్ (ఫైల్ ఫోటో)

మన తెలంగాణ/హత్నూర : సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలం, గుండ్ల మాచునూర్ గ్రామ శివారులోని కొవాలెంట్ రసాయన పరిశ్రమలో రియాక్టర్ వద్ద మంటలు అంటుకోవడంతో ఒక కార్మికుడు మృతి చెందాడు. ఈ సంఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. హత్నూర పోలీసులు, స్థానికులు కథనం ప్రకారం.. హత్నూరకు చెందిన వినోద్ కుమార్ (30) కెమిస్ట్‌గా, జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ఫాదర్ మారండి, లాల్ బాబ్ తూరి, స్వాధీన్ రాజు పరిశ్రమలోని టిబి బ్లాక్ 4 బ్లాక్‌లో కార్మికులుగా పనిచేస్తున్నారు. రియాక్టర్ వద్ద అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో అక్కడే పనిచేస్తున్న కార్మికులను అగ్నికీలలు చుట్టుముట్టాయి. ప్రమాదం వద్ద అగ్ని ప్రమాద నివారణ చేపట్టే పరికరాలు లేకపోవడంతో మంటలు అంటుకొని పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఎగసిపడిన మంటలకు భయపడి కార్మికులు ప్రాణాలను అరచేతిలో పట్టుకొని ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. కానీ రియాక్టర్ వద్ద పనిచేస్తున్న నలుగురు కార్మికులు కెమిస్ట్‌తో కలిపి మంటలు అంటుకొని తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను యాజమాన్యం గుట్టుచప్పుడు కాకుండా చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించింది. ప్రమాదం విషయాన్ని పరిశ్రమ యాజమాన్యం గోప్యంగా ఉంచడం, వేకువజామున వినోద్ కుమార్ మృతి చెందినట్లు కుటుంబీకులకు సమాచారం ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బుచ్చేంద్ర, స్థానికులు, మృతుడి కుటుంబ సభ్యులతో మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పరిశ్రమ గేటు ముందు బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఎంతకీ యాజమాన్యం స్పందించకపోవడంతో సంగారెడ్డి=నర్సాపూర్ ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. మృతునికి భార్య, ఐదు నెలల బాబు ఉన్నారు. ఆ కుటుంబానికి అన్యాయం జరిగిందని, ఇందుకు కారకులైన పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం

• ఇప్పటికే ఐదు హామీలను అమలు చేశాం • యాదగిరిగుట్ట దేవస్థానం నిర్మాణంలో అవినీతిపై విచారణ చేయిస్తాం • లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు మాకే..

• బిజెపి నేతలతో టచ్‌లో హరీశ్‌రావు, జంప్ తప్పదు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

మన తెలంగాణ/యాదాద్రి భువనగిరి ప్రతినిధి : రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన తరువాత యువతకు 30 వేల ఉద్యోగాలిచ్చామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గ్రూప్ 1, డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని ఓ హోటల్లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడు తూ... మాజీ సిఎం కెసిఆర్ పాలనలో పదేళ్లలో 6 వేల స్కూళ్లను మూసివేశారన్నారు. గత పదేళ్లుగా ఆ పార్టీ పాలనతో పోయిన రాష్ట్ర ప్రతిష్టను ప్రస్తుత తమ సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పునరుద్ధరించిందని వ్యాఖ్యానించారు. కెసిఆర్ ప్రభుత్వానికి, రేవంత్ ప్రభుత్వానికి నక్కకు, నాగలోకానికి మధ్య ఉన్నంత తేడా ఉందని అన్నారు. కెటిఆర్ చెప్పినట్లుగా సింఎ రేవంత్ రెడ్డి బిజెపిలోకి పోవడం కాద ని, బావబామ్మర్దులకు పడక పార్లమెంట్ ఎన్నికల తర్వాత హరీశ్ రావు బిజెపిలోకి పోతారని జోస్యం చెప్పారు. ఆ పార్టీతో ఇప్పటికే హరీశ్‌రావు సంప్రదింపులు చేస్తున్నట్లుగా తెలుస్తోందన్నారు. గడిచిన పదేళ్లలో కెసిఆర్ తెలంగాణను సర్వనాశనం చేశారని దుయ్యబట్టారు. కోట్లాది రూపాయల అప్పులపాలు చేసి రాష్ట్రాన్ని వందేళ్లు వెనక్కి నెట్టారని ఆరోపించారు. కెసిఆర్‌కు సిఎం రేవంత్ రెడ్డిని ఎదుర్కొనే శక్తి లేకే అసెంబ్లీకి రావడం లేదని ఎద్దేవా చేశారు. బిఆర్‌ఎస్ వారిలాగా ఆ పార్టీ ఎంఎల్‌ఎలను తాము చేర్చుకుంటూపోతే గులాబీ దళంలో మిగిలేది 'ఆ నలుగురు మాత్రమే' అని వ్యాఖ్యానించారు. తమ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీని భువనగిరి పార్లమెంట్ నుంచి పోటీ చేయాలని లేఖ రాశానని, ఒక్కవేళ ఆయన తెలంగాణ నుంచి పోటీ చేస్తే ప్రధాని మోదీ కంటే ఎక్కువ మెజారిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బిఆర్‌ఎస్ ఒక్క ఎంపి సీటు కూడా గెలువదని, తమ పార్టీ 14 ఎంపి సీట్లు గెలుస్తుందని అన్నారు. బిఆర్‌ఎస్‌ను కాపాడుకునేందుకు కెసిఆర్‌కు దిక్కులేక చివరకు బిఎస్‌పి నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ కాళ్లు పట్టుకునే పరిస్థితి వచ్చిందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోనే కాకుండా యాదాద్రి దేవస్థానం అభివృద్ధి పేరు తో కూడా కెసిఆర్ కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. యాదాద్రి అభివృద్ధిలో జరిగిన అవినీతిపై విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం హయాంలో నిత్యం ఏదో ఒక కుంభకోణం జరిగేదని, అప్పటి పాలకు లు రాష్ట్ర వనరులను దోచుకున్నారని విమర్శించారు. యువకులకు ఉద్యోగాలివ్వకుండా వారి జీవితాలతో ఆ ప్రభుత్వం ఆడుకుందన్నారు. ఆర్ఆర్ఆర్ నిర్మాణంలో మార్పులు చేర్పులు ఉంటాయని, ఎవరికీ ఇబ్బంది కలుగకుండా అందరికీ సమన్యాయం జరిగేలా నిర్మాణం చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, తుంగతుర్తి ఎంఎల్‌ఎ మందుల సామేల్, డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు అంతర్ రాష్ట్ర
డీజిల్ దొంగల అరెస్ట్

మన తెలంగాణ/మిర్యాలగూడ : హైవేలపై ఆగి ఉన్న, పార్కింగ్ చేసిన ఫోర్ వీలర్లు, లారీలను లక్ష్యంగా చేసుకుని డీజిల్ దొంగతనం చేస్తున్న ఆరుగురు సభ్యులు గల ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు నల్లగొండ జిల్లా, మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖరరాజు తెలిపారు. ఈ ముఠా నుంచి రూ.6 లక్షల నగదుతో పాటు 700 లీటర్ల డీజిల్, నాలుగు కార్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. బుధవారం తెల్లవారు జామున వాడపల్లి ఎస్ఐ రవి, తమ సిబ్బందితో కలిసి ఆర్‌టిఎ సరిహద్దు చెక్ పోస్టు వద్ద పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో వాహనాలను తనిఖీ చేశారని అన్నారు. రెండు కార్లలో ఆరుగురు వ్యక్తులు అనుమానాస్పదం గా ఉండడంతో తనిఖీ చేసి విచారించామన్నారు. ఆరుగురు వ్యక్తులు వారు చేసిన నేరాన్ని అంగీకరించారని వివరించారు. గత కొన్ని రోజులు గా నల్గొండ, సూర్యాపేట జిల్లాలోని రహదారుల వెంబడి పార్క్ చేసి ఉన్న లారీలను టార్గెట్‌గా చేసి, డ్రైవర్లు నిద్రమత్తులో ఉన్న సమయంలో లారీ డీజిల్ ట్యాంక్ తాళాలు పగులగొట్టి, స్క్రూలు తీసి, డీజిల్ దొంగిలించేవారని అన్నారు. ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా ఆ డీజిల్‌ను మరో రెండు కార్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలించేవారని తెలిపారు. జిల్లా ఎస్‌పి చందనా దీప్తి ఆదేశాల మేరకు మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు, వాడపల్లి ఎస్ఐ ఇ. రవి, సిబ్బంది, సిసిఎస్ హెడ్‌కానిస్టేబుల్ విష్ణు సహాయంతో నిందితులను పట్టుకొన్నామని అన్నారు.

ఈ ముఠా సభ్యుల్లో ఐదుగురు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా, బొలపల్లి మండలం, సీతారాంపురం తండాకు చెందినవారని అన్నారు. బాణావత్ బాలబద్దు నాయక్ అలియాస్ బాలు నాయక్, బాణావత్ గోవింద్ నాయక్, మేరజుత్ శ్రీను నాయక్, ముడావత్ వెంకటేశ్వర్లు నాయక్, మేరజుత్ బాబ్రీ నాయక్‌తోపాటు నల్గొండ జిల్లా, నేరేడుగొమ్ము మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన వడ్త్య రాజు నాయక్ ముఠాగా ఏర్పడి డీజిల్ చోరీ చేస్తూ వాటితో వచ్చిన డబ్బును వాహనాలు కొనుగోలు చేయడంతో పాటు జల్సాలకు వినియోగిస్తున్నారని తెలిపారు.

స్వాధీనతా ప్రకటన — DCB BANK

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **డిసిబి బ్యాంక్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన తేదీలలో డిమాండ్ నోటీసు జారీ చేసి రుణగ్రహీతలను (రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత) పట్టికలో వివరించిన విధంగా నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత రుణ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002లోని సెక్షన్ 14(1)తో చదువబడుతు మరియు రూల్ 8తో చదవబడుతూ చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలుపబడిన ఆస్తులను ఈ క్రింది సంతకందారు దిగువ తెలిపిన తేదీన **స్వాధీనము** చేసుకోవడమైనది రుణగ్రహీతకు, సహ రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను, సహ రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులు (స్థిరాస్తి వివరణ)తో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒక వేళ జరిపినట్లయితే **డిసిబి బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము క్రింద వర్తించును.
మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

డిమాండ్ నోటీసు తేది	23 ఆగస్టు, 2023
రుణగ్రహీత(ల) మరియు (సహ- రుణగ్రహీత(ల) పేరు	శ్రీ యాదగిరి కంది మరియు శ్రీమతి కంది రమా
లాంఛన ప్రాయంగా స్వాధీనతా తేది	1 మార్చి, 2024
రుణ ఖాతా నెంబర్	DRBLWAR00456980
రావల్సిన బకాయి మొత్తం	తేది : 22.08.2023 నాటికి రూ.14,17,116.08 (రూపాయలు పద్నాలుగు లక్షల పదిహేడు వేల ఒక వంద పదహారు మరియు పైసలు ఎనిమిది మాత్రమే)
స్థిరాస్తి వివరణ	వరంగల్, సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలో ఉండి మరియు హన్మకొండ (మం), పైడిపల్లి గ్రామపంచాయతీ బోర్డు పరిధిలో ఉండి వరంగల్ జిల్లా, హన్మకొండ (మం), పైడిపల్లి గ్రామంచాయతీ బోర్డు, పైడిపల్లి (గ్రా) వద్ద ఉన్న 150 చ.గ.లు (లేదా) 0125.41 చ.మీ.ల విస్తీర్ణం గల సర్వే నెం.1219లోని ఖాళీ ప్లాట్ యొక్క భాగము (సెక్యూర్డ్ ఆస్తులు).
డిమాండ్ నోటీసు తేది	24 ఆగస్టు, 2023
రుణగ్రహీత(ల) మరియు (సహ- రుణగ్రహీత(ల) పేరు	శ్రీ ఇ. ఉమా మహేశ్వరరావు మరియు శ్రీమతి ఇ. పార్వతి,
లాంఛన ప్రాయంగా స్వాధీనతా తేది	04 మార్చి, 2024
రుణ ఖాతా నెంబర్	HHOMSEC00041192/DRMBSEC00422860/ DRMBSEC00422825/ DRBLSEC00521916
రావల్సిన బకాయి మొత్తం	తేది : 24.08.2023 నాటికి రూ.17,33,604.54 (రూపాయలు పదిహేడు లక్షల ముప్పై మూడు వేల ఆరు వందల నాలుగు మరియు పైసలు యాభై నాలుగు మాత్రమే)
స్థిరాస్తి వివరణ	రంగారెడ్డి జిల్లా, ఇంతకుముందు కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్‌ఎంసి కాప్రా సర్కిల్ మరియు మండలం పరిధిలో బృందావన్ కాలనీ వద్దగల (బ్లాక్ నెం.19 క్రింద కవర్ చేయబడినది) 20.09 చ.మీ.లకు సమానమైన 25.00 చ.గ.ల భూమి అవిభాజ్య వాటాతోపాటు (558.00 చ.గ.లలో) కామన్ ఏరియా, పార్కింగ్, స్టైయిర్‌కేస్, మొదలైనవాటి అన్నింటితోపాటు 496 చ.అ.ల ప్లింత్ ఏరియాతో సర్వే నెం.లు: 498 & 499లో మున్సిపల్ డోర్ నెం. 1-19-66/15/103తో ఫ్లాట్ నెం. 15పై ఎన్నార్ టవర్స్ ఫేజ్-2లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో నెం. 103 గల నివాస ఫ్లాట్ యావత్తు. (సెక్యూర్డ్ ఆస్తులు).
డిమాండ్ నోటీసు తేది	16 ఆగస్టు, 2023
రుణగ్రహీత(ల) మరియు (సహ- రుణగ్రహీత(ల) పేరు	శ్రీ హైమావతి పొడెటి, శ్రీ దినేష్ పొడెటి శ్రీ కిషోర్ కుమార్ పొడెటి మరియు శ్రీ కృష్ణ పొడెటి
లాంఛన ప్రాయంగా స్వాధీనతా తేది	01 మార్చి, 2024
రుణ ఖాతా నెంబర్	DRBLWAR00502915
రావల్సిన బకాయి మొత్తం	తేది : 16.08.2023 నాటికి రూ.13,35,105.19 (రూపాయలు పదమూడు లక్షల ముప్పై ఐదు వేల ఒక వంద ఐదు మరియు పైసలు పంతొమ్మిది మాత్రమే)
స్థిరాస్తి వివరణ	వరంగల్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ సిటీ మరియు అర్బన్ జిల్లా, గిర్మాజీపేట్, గోవిందరాజుల గుట్ట వద్ద ఉన్న 67.83 చ.గ.లు లేదా 56.70 చ.మీ.ల విస్తీర్ణం గల జిడబ్ల్యుఎంసి ఇం.నెం.10-1-65 గల ఇంటి ఆస్తి (సెక్యూర్డ్ ఆస్తులు).

తేది : 07.03.2024 డిసిబి బ్యాంక్ లిమిటెడ్ తరపున
ప్రదేశం : వరంగల్ అధీకృత అధికారి

NIDO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ — nido

(పూర్వపు ఎడెల్‌వైస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) (NIDO)
రిజిస్టర్డ్ కార్యాలయము : టవర్ 3, 5వ అంతస్తు, బి-వింగ్, కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్ల (వెస్ట్), ముంబయి-400070. ప్రాంతీయ కార్యాలయ చిరునామా : నం. 7-1-24/ఆర్‌టి/ 04వ అంతస్తు, రొక్సాన టవర్స్-బ్లాక్-బి, గ్రీన్‌ల్యాండ్స్ సిగ్నల్, బేగంపేట్, హైదరాబాద్-500016.

SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువ తెలిపిన రుణగ్రహీత/లు నిడో నుంచి వారు పొందిన రుణసదుపాయాల యొక్క అసలు మరియు వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనారు మరియు సదరు రుణఖాతాలు నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI చట్టము)లోని సెక్షన్ 13(2) క్రింద వారికి చివరగా తెలిసిన వారి చిరునామాలకు డిమాండ్ నోటీస్ పంపబడినది. సదరు డిమాండ్ నోటీస్‌కు అదనంగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా వారికి తెలియజేయడమైనది.
రుణగ్రహీతలు, సెక్యూరిటీలు, రావాల్సిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీస్ మరియు క్లెయిమ్ చేసిన మొత్తముల యొక్క వివరములు ఈ క్రింద తెలియజేయబడినవి.

2. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారుల పేరు మరియు చిరునామా మరియు రుణ మొత్తం : సయ్యద్ ఫర్హాన (రుణగ్రహీత), సయ్యద్ ఖాజా (సహ-రుణగ్రహీత), ఇం.నెం.8-5-18/1, మోమినన్ బజార్, ఖమ్మం (అర్బన్), ఖమ్మం- 507001.
LAN.No.: LWARSTH0000032770 & LWARSTH0000094359 రుణ ఒప్పంద తేది: 24.10.2017 & 09.09.2022
రుణ మొత్తం: రూ.10,00,000/- (రూపాయలు పది లక్షలు మాత్రమే), & రూ.7,50,000/- (రూపాయలు ఏడు లక్షల యాభై వేలు మాత్రమే), ఎన్‌పిఏ తేది: 04.02.2024, డిమాండ్ నోటీస్ తేది: 15.02.2024
బకాయి మొత్తం: రూ.8,77,533.98 (రూపాయలు ఎనిమిది లక్షల డెబ్బై ఏడు వేల ఐదు వందల ముప్పై మూడు పైసలు తొంభై ఎనిమిది మాత్రమే) & రూ.7,94,865.76 (రూపాయలు ఏడు లక్షల తొంభై నాలుగు వేల ఎనిమిది వందల అరవై ఐదు పైసలు డెబ్బై ఆరు మాత్రమే) మరియు డిమాండ్ నోటీస్ తేది : 15.02.2024 నుండి తదుపరి వడ్డీ.
ఆస్తి షెడ్యూల్ : వరంగల్ ఫోర్ట్- 506002, శివ నగర్ వద్ద గల 800 చ.అ.లు (జి+1) విస్తీర్ణంగల ప్లింత్ ఏరియాతో 83.83 చ.మీ.లకు సమానమైన 100.27 చ.గ.ల విస్తీర్ణం (కామన్ ప్యాసెజ్ ఏరియా 13.77 చ.గలతో కలిపి) ఇం.నెం.16-10-839 గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: 6'-0" వెడల్పు కామన్ ప్యాసెజ్, దక్షిణం: ఎస్‌డి ఇక్బాల్ యొక్క ఇం.నెం.16-10-840, తూర్పు: 30'-0" వెడల్పు సిసి రోడ్, పడమర: ఇం.నెం.16-10-839.

పైన తెలిపిన రుణగ్రహీత/లు అయిన మీరు పైన తెలిపిన విధంగా రావాల్సిన బకాయి మొత్తాలను ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా పూర్తిగా చెల్లించవలసిందిగా కోరడమైనది విఫలమైనచో పైన తెలిపిన సెక్యూరిటీలను అమలు చేయుటకు SARFAESI చట్టం క్రింద చర్య తీసుకొనుట క్రింది సంతకముదారుకు తప్పనిసరి కాగలదు. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం మా సమ్మతి లేకుండా అమ్మకం, లీజ్ లేదా ఇతర విధంగా పైన తెలిపిన సెక్యూరిటీలను బదిలీ చేయుట నుండి మీరు నిరోధించబడినారు.

ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి,
తేది: 07.03.2024 NIDO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు ఎడెల్‌వైస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)తరపున

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హన్మకొండ బ్రాంచ్, 6-7-62, 6-7-63/1, 6-7-64/1, రాగన్న దర్వాజ, పోస్ట్ ఆఫీస్ ఎదురుగా, హన్మకొండ, వరంగల్-506001

తిరుగు రశీదుతో రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తేది: 01.09.2023

అనుబంధం-1

దిగువ వారికి, 1. శ్రీ కాసర్ల అనిల్ కుమార్ (దరఖాస్తుదారు), ఇ.నెం. 6-8-15, రాగన్న దర్వాజ, హన్మకొండ, వరంగల్- 506001. మొబైల్ నెం. 9848775950.
2. శ్రీమతి కాసర్ల సుధా రాణి (సహ-దరఖాస్తుదారు), ఇ.నెం. 6-8-15, రాగన్న దర్వాజ, హన్మకొండ, వరంగల్-506001.
హామీదారు/లు: 1) శ్రీ సిహెచ్. సారంగ కుమార్ తండ్రి శ్రీ కనకయ్య, ఇ.నెం. 6-8-245, సాగర్ స్ట్రీట్, హన్మకొండ, వరంగల్ జిల్లా. మొబైల్ నెం. 9849432313.
2) శ్రీమతి కె. లక్ష్మీ నర్సమ్మ, ఇ.నెం. 6-8-15, సాగర్ స్ట్రీట్, రాగన్న దర్వాజ, హన్మకొండ, వరంగల్- 506001.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 (2) క్రింద నోటీసు
1. మీ అభ్యర్థన మేరకు మేము రూ.6,90,000/- (రూపాయలు ఆరు లక్షల తొంభై వేలు మాత్రమే) పూర్తి మొత్తానికి వివిధ రుణ పరిమితులను మంజూరు చేసారు మరియు మాచే మంజూరు చేయబడిన వివిధ రుణ సదుపాయముల వివరములు దిగువ విధంగా ఉన్నాయి:
- రూ.6,90,000 కొరకు సెంట్ మార్టగేజ్ లోన్ ఖాతా నెం. 2989145823
2. తేది: 01.09.2023 నాటికి రూ.3,98,822.55/- (రూపాయలు మూడు లక్షల తొంభై ఎనిమిది వేల ఎనిమిది వందల ఇరవై రెండు మరియు పైసలు యాభై ఐదు మాత్రమే) పూర్తి మొత్తాన్ని మీరు మాకు బకాయి ఉన్నారని మేము మీకు తెలియజేయుచున్నాము. రూ.3,98,822.55/- (రూపాయలు మూడు లక్షల తొంభై ఎనిమిది వేల ఎనిమిది వందల ఇరవై రెండు మరియు పైసలు యాభై ఐదు మాత్రమే) పూర్తి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనారు. (సదరు మొత్తంలో నోటీసు తేది నాటికి అసలు + వడ్డీ బకాయిగా ఉన్నారని తెలియజేయడమైనది). 3. మీరు పూర్తి బకాయిలు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన మార్గదర్శకాలు లేదా సూచనలు/ బ్యాంక్ మార్గదర్శకాలకు అనుగుణంగా తేది: 29.05.2023 నాటికి మీ బకాయిలను మేము నిరర్థక ఆస్తిగా వర్గీకరించాము. 4. మాకు పూర్తి మొత్తం తిరిగి చెల్లించమని మేము పలుమార్లు నోటీసు పంపినప్పటికి మరియు భౌతికముగా అభ్యర్థించినప్పటికీ మీరు ఇప్పటి వరకు చెల్లించలేదని మేము తెలియజేయుచున్నాము. 5. మాచే మంజూరు చేయబడిన రుణ పరిమితులకు దిగువ తెలిపిన ఆస్తులు/ సెక్యూరిటీ అగ్రిమెంట్స్ (సెక్యూర్డ్ ఆస్తులు)చే హామీ కల్పించబడినదని మీకు తెలుసు. బ్యాంక్‌కు ఇఎం క్రింద వరంగల్ ఎస్ఆర్ఓ వద్ద పార్టిషన్ డీడ్ నెం. 9246/2003, తేది: 23.12.2003 ప్రకారం రిజిస్టర్ చేయబడి శ్రీ కాసర్ల అనిల్ కుమార్ పేరున ఉండి వరంగల్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలో వరంగల్ జిల్లా, హన్మకొండ, ఏనుగులగడ్డ మెయిన్ రోడ్ వద్ద గల 81.00 చ.గ.లు లేదా 67.71 చ.మీ.ల మొత్తం విస్తీర్ణము గల గ్రౌండ్ ఫ్లోర్ మరియు మెజనైన్ ఫ్లోర్ ఇం.నెం. 3-3-3, 3-3-4 & 3-3-5 కలిగిన స్థిర నివాస ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: అమ్మక్క ఆస్తి, దక్షిణం: హనుమకొండ నుండి వరంగల్ మెయిన్ రోడ్, తూర్పు: భాగ్యలక్ష్మి యొక్క ఇం.నెం. 3-3-2 గల ఇల్లు, పడమర: శ్రీనివాస్ యొక్క ఇం.నెం. 3-3-6 గల ఇల్లు. 6. పైన తెలిపిన కారణాల కారణంగా ఈ నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా మీ బకాయిలను పూర్తిగా చెల్లించమని మిమ్మల్ని కోరడమైనది, విఫలమైనచో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద మాకు గల అన్ని హక్కులను వినియోగించుకుంటాము. చట్టం యొక్క సెక్షన్ 13 క్రింద మాకు లభించు అధికారాలలో ఇతర వాటితో పాటు దిగువ తెలిపిన అధికారాలు కూడా కలిగియున్నాము. (i) సెక్యూర్డ్ ఆస్తి రాబట్టుకునేందుకు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ చేసేందుకు హక్కుతో పాటు రుణగ్రహీత యొక్క సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకొనుట (ii) సెక్యూర్డ్ ఆస్తి రాబట్టుకునేందుకు మరియు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ చేసేందుకు హక్కుతో పాటు రుణగ్రహీత యొక్క వ్యాపార నిర్వహణ చేపట్టుట. (iii) మాచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనంలో తీసుకోబడిన సెక్యూర్డ్ ఆస్తులను నిర్వహించేందుకు మేనేజర్‌గా ఏ వ్యక్తినైనా నియమించుట మరియు మాచే సెక్యూర్డ్ ఆస్తి బదిలీకి సంబంధించి ట్రాన్స్‌ఫర్‌కి సంబంధించిన లేదా దానికి సంబంధించిన అన్ని హక్కులు సంక్రమిస్తాయి. సెక్యూర్డ్ ఆస్తి మీచే బదిలీ చేయబడిన విధంగానే బదిలీ చేయబడుతుంది. (iv) మీ నుంచి సెక్యూర్డ్ ఆస్తులు వేటినైనా ఏ వ్యక్తి అయినా సేకరిస్తే మరియు మీకు ఎవరినుంచైనా సొమ్ము మొత్తం బకాయి ఉన్న లేదా మీకు ఎవరైనా బకాయి పడిన సెక్యూర్డ్ రుణము చెల్లించుటకు తగినంత సొమ్ము రాబట్టుకునేందుకు మీరు మాకు (సెక్యూర్డ్ క్రెడిటార్‌కు) వ్రాత పూర్వకముగా నోటీసు ద్వారా కోరినప్పుడు మీరు చెల్లించవలసి ఉంటుంది. 7. పైన తెలిపిన అధికారాలను వినియోగించుకుంటు వసూలు చేయబడిన మొత్తం మేము సరైన విధంగా ఖర్చు చేసినట్లు భావించిన విధంగా లేదా అందులో అనుషంగిక వ్యయాల నిమిత్తం అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల చెల్లింపు కొరకు మొదట వినియోగించబడును మరియు ఈ నోటీసు తేది నుండి వాస్తవంగా వసూలయ్యే తేది వరకు అంగీకరించిన రేటు వంతున పైన తెలిపిన విధంగా బకాయి చెల్లింపునకు రెండవ సారి వినియోగించుకోబడును మరియు మిగిలిన మొత్తం ఏదైనా ఉంటే అతని హక్కు మరియు ప్రయోజనానికి అనుగుణంగా అందుకు హక్కుగల వ్యక్తికి చెల్లించబడును, అట్టి మొత్తం స్వీకరించేందుకు ఏ వ్యక్తికి హక్కు లేనట్లయితే అది మీకు చెల్లించబడుతుంది. 8. ఈ నోటీసు స్వీకరణ తరువాత, సెక్యూర్డ్ క్రెడిటార్ ముందస్తు సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులు వేటినైనా అమ్మకం, లీజు లేదా ఇతరత్ర మీరు బదిలీ చేయరాదు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 29 గమనించవలసిందిగా మేము కోరుచున్నాము. చట్టంలోని ఏవేని నిబంధనలు మీరు ఉల్లంఘించినట్లయితే 1 సంవత్సరం వరకు కారాగార శిక్షా లేదా జరిమానాతో లేదా రెండింటికి శిక్షార్హులౌతారని సదరు చట్టంలో తెలియజేయడమైనది. 9. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మా చర్య లేదా ప్రొసీడింగ్ చేపట్టడమే కాకుండా మేము దిగువ హక్కులు కలిగి ఉంటాము (i) మీ నుంచి మరియు లేదా హామీదారుల నుండి రావలసిన బకాయిలను వసూలు చేసుకొనుటకు సందర్భానుసారంగా డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ కోర్టు సమక్షంలో మీపై మరియు లేదా హామీదారులపై ఏక కాలంలో దావాలు /దరఖాస్తులు/ కేసులు దాఖలు చేయబడుతాయి, ముందుకు సాగుతాము మరియు అనుసరించబడును మరియు లేదా (ii) ఒప్పంద రేటు వంతున వడ్డీతో పాటు రావలసిన పూర్తి బకాయి మొత్తం సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం రాబడుల నుంచి సంతృప్తికరంగా వసూలు కానట్లయితే మా బ్యాంక్‌కు బకాయి ఉన్న మిగిలిన మొత్తాన్ని వసూలు చేసేందుకు డిఆర్‌టి/ కోర్టు సమక్షంలో మీపై మరియు లేదా గ్యారంటార్లపై ముందుకు సాగుతాము. (iii) చట్టంలోని నిబంధనల క్రింద మీరు చేసిన చర్యలు లేదా తప్పిదాలకు సంబంధించి క్రిమినల్ చర్య చేపట్టేందుకు మీపై మరియు లేదా హామీదారు/లపై ముందుకు సాగెదము. (iv) వార్తా పత్రికలు మరియు/ లేదా మ్యాగజైన్లు మరియు/ లేదా వెబ్‌సైట్లలో బ్యాంక్ బకాయిల ఎగవేతదారుగా మీ ఫోటోగ్రాఫ్‌తో పాటు మీ పేరు, చిరునామాను ప్రచురించెదము. 10. సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకునేందుకు లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

ప్రదేశం : హన్మకొండ, తేది : 01.09.2023 అధీకృత అధికారి

పృథ్వి అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ — PARAS

నమోదిత మరియు కార్పొరేట్ కార్యాలయము: డి.నెం.1-55, రాజ ప్రాసాదము, 4వ అంతస్తు, వింగ్-1, మసీద్ బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్-84, CIN: U67120TG2007PLCO53327, టెలిఫోన్ నెం. 040-41413333. ఫ్యాక్స్: 040-41413301, ఇ-మెయిల్: co@paras.org.in, వెబ్‌సైట్: www.paras.org.in

సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకము కొరకు వేలం-సహిత-సీల్డు టెండర్లు కోరుతూ ఆహ్వాన ప్రకటన
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
(రూల్ 8(6) నిబంధనలను రెఫర్ చేయండి)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా SARFAESI యాక్ట్‌లోని నిబంధనల మేరకు ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తులను టెండరు సహిత వేలము ద్వారా మెస్సర్స్ పృథ్వి అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS)కు మెస్సర్స్ ఎంఎస్ఆర్ మెగా బయో పవర్ లిమిటెడ్ నుండి రావలసిన బకాయి మొత్తం అనగా తేది: 29.02.2024 నాటికి రూ. 120,57,77,804/- (రూపాయలు నూట ఇరవై కోట్ల యాభై ఏడు లక్షల డెబ్బై ఏడు వేల ఎనిమిది వందల నాలుగు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన తేది, సమయం మరియు ప్రదేశములలో 'ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే' ప్రాతిపదికన సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముటకు నిర్ణయించడమైనది.

స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:

ఐటం నెం. 1: రిజర్వు ధర: రూ. 2,00,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 20,00,000/-
వరంగల్ జిల్లా, హన్మకొండ, సుబేదారి (హంటర్ రోడ్) వద్ద సర్వే నెం. 1005లో ఎంపిఎల్ నెం. 1-7-65 (కొత్తది), 1/685/1 (పాతది) లో 500.55 చ.గ.ల విస్తీర్ణము గల ఓపెన్ ల్యాండ్ యావదాస్తి ఎం. వసంతకు చెందియున్నది. సరిహద్దులు: తూర్పు: 15' వెడల్పు రోడ్డు, పడమర: బిలక్విస్ బేగం ప్లాటు, ఉత్తరం: అబ్దిదా జహాన్ గృహము, దక్షిణం: రోడ్డు.

ఐటం నెం. 2: రిజర్వు ధర: రూ. 3,00,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 30,00,000/-
వరంగల్ జిల్లా, హన్మకొండ, సహకార్ నగర్ వద్ద సర్వే నెం. 1000లో ప్లాట్ నెం. 91 & 92లలో మొత్తం 494 చ.గ.లు (247+247) విస్తీర్ణము గల భూమిలో 2044.50 చ.అ.లతో గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1609.50 చ.అ.లతో 1వ అంతస్తులతో ఇ.నెం. 1-9-1141తో గల నివాస గృహము యావదాస్తి పి. నర్సదకు చెందియున్నది. ప్లాట్ నెం. 91 సరిహద్దులు (247 చ.గ.లు): తూర్పు: ప్లాట్ నెం. 106, పడమర: 33' రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 92, దక్షిణం: ప్లాట్ నెం. 90. ప్లాట్ నెం. 92 సరిహద్దులు (247 చ.గ.లు): తూర్పు: నర్సయ్య యొక్క ప్లాట్ నెం. 105, పడమర: 33' రోడ్డు, ఉత్తరం: కె. సరోజినికి చెందిన ప్లాట్ నెం. 93, దక్షిణం: ప్లాట్ నెం. 91.

ఐటం నెం. 3: రిజర్వు ధర: రూ. 1,50,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 15,00,000/-
వరంగల్ జిల్లా, హన్మకొండ, లస్కర్‌బజార్ వద్ద సర్వే నెం. 1147లో 130 చ.గ.ల అవిభాజ్యవాటాతో పాటు 2096 చ.అ.ల సూపర్‌ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియా కలుపుకొని) ఇ.నెం. 6-1-225 (6-1-225/4) లోని వాణిజ్య షాపింగ్ కాంప్లెక్స్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో కమర్షియల్ షాప్ నెం. ఏ-1 యావదాస్తి ఎం. పుష్పలతకు చెందియున్నది. సరిహద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశము, పడమర: ఓపెన్ లాబీ, ఉత్తరం: కారిడార్, దక్షిణం: షాప్ నెం. ఏ-2.

ఐటం నెం. 4: రిజర్వు ధర: రూ. 1,00,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 10,00,000/-
వరంగల్ జిల్లా, హన్మకొండ, లస్కర్‌బజార్ వద్ద సర్వే నెం. 1147లో 130 చ.గ.ల అవిభాజ్యవాటాతో పాటు 2183.50 చ.అ.ల సూపర్ ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియా కలుపుకొని) ఇ.నెం. 6-1-225 (6-1-225/6) లోని వాణిజ్య షాపింగ్ కాంప్లెక్స్‌లోని 2వ అంతస్తులో కమర్షియల్ షాప్ నెం. సి-1 యావదాస్తి మందల శ్రీనివాస్ రెడ్డికు చెందియున్నది. సరిహద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశము, పడమర: కారిడార్, ఉత్తరం: కారిడార్, దక్షిణం: షాప్ నెం. సి-2 మరియు ఖాళీ ప్రదేశము.

రుణముల జాబితా/ వ్యాజ్యములు

కోర్టు పేరు	కేస్ నెం.	ప్రస్తుత స్థితి
డిఆర్‌టి-II, హైదరాబాద్	TA 3316/2017	పెండింగ్‌లో కలదు
డిఆర్‌టి-II, హైదరాబాద్	SA 242/2021	పెండింగ్‌లో కలదు

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు మెస్సర్స్ పృథ్వి అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ అనగా www.paras.org.in/tenders కు అనుసంధానం చేస్తూ రెఫర్ చేయడమైనది.
సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్: http://www.bankeauctions.com ద్వారా "ఆన్‌లైన్-వేలం అమ్మకం" నిర్వహించుట ద్వారా షెడ్యూల్ ఆస్తి/లు లను అమ్మకం చేయబడును. ఇ-వేలం తేది వివరములు, బిడ్డు ఫారము దాఖలు చేయుటకు ఆఖరు తేది, రిజర్వు ధర, ధరావత్తు సొమ్ము, బిడ్డు పెంపుదల మొత్తం మరియు ఇ-వేలం సమయం ఈ క్రింద తెలుపబడినది.

వేలం తేది	ఐటం నెం.	బిడ్డింగ్ పెంపుదల	వేలం సమయము
27.03.2024	1	50,000	ఉ॥ 11.00 గం॥లకు
27.03.2024	2	50,000	మ॥ 12.00 గం॥లకు
27.03.2024	3	50,000	మ॥ 1.00 గం॥లకు
27.03.2024	4	50,000	మ॥ 2.00 గం॥లకు

ఒకవేళ వేలం ముగింపు సమయంలో బిడ్డు వేసినచో ఇ-వేలం సమయం ఒక్కొక్కసారి 5 ని॥ల ఆటో పొడిగింపుతో అనగా ఇ-వేలం ముగింపు సమయం ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమితంగా పొడిగించబడును.
సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ అనగా https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలంలో ప్రజానీకము పాల్గొనుటకు ఆహ్వానిస్తున్నారు. సర్వీస్ ప్రొవైడర్ చిరునామా వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి (1) శ్రీ ధరణి కృష్ణ, సంప్రదించాల్సిన నెం. 9948182222, ఇ-మెయిల్ ఐడి: (1) dharani.p@c1india.com & (2) andhra@c1india.com.
ఇ-వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్: https://www.bankeauctions.com & www.paras.org.in/tendersను దర్శించవలసిందిగా ఔత్సాహిక బిడ్డర్లు/ పాల్గొనుదారులను కోరడమైనది మరియు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో భాగముగా మరియు వారి బిడ్డు దాఖలు చేయుట కొరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్, హెల్ప్, ప్రొసీజర్, ఇ-వేలం గురించి ఆన్‌లైన్ శిక్షణ మొ॥గు॥ వాటి కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించుట అవసరము. ఔత్సాహిక పాల్గొనుదారులు ధరావత్తు సొమ్మును RTGS/NEFT/ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క క్రింద తెలిపిన ఇ-వేలం వసూలు ఖాతాకు జమ చేయవలెను.

ఖాతా నెంబర్	100631100000229
సెక్యూర్డ్ క్రెడిటార్	మెస్సర్స్ పృథ్వి అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
బ్యాంక్	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బ్రాంచ్	మిడ్ కార్పొరేట్ బ్రాంచ్- పంజాగుట్ట, హైదరాబాద్
IFSC కోడ్	UBIN0577901

ఔత్సాహిక బిడ్డర్లు పైన పొందుపరచిన వేలం టేబుల్‌లోని ఆఖరి తేదీకి పూర్వమే అవసరమైన వివరములు అనగా ధరావత్తు దాఖలు ధృవీకరణ, పాన్ కార్డు, ఆధార్, నివాస & గుర్తింపు ధృవీకరణతో ఆన్‌లైన్ బిడ్ ఫారమును దాఖలు చేయవలసిందిగా కోరడమైనది.
ఔత్సాహిక బిడ్డర్లు అన్ని విధాల పూర్తిచేసిన బిడ్డు ఫారము యొక్క హార్డ్ కాపీని సెల్ఫ్ అటెస్టెడ్ కాపీలతో పాటు పైన తెలిపిన పత్రములను రిజిస్టర్డ్ పోస్ట్/ స్పీడ్ పోస్ట్/ కొరియర్ ద్వారా క్రింద తెలిపిన చిరునామాలోని దిగువ సంతకందారుకు తేది: 26.03.2024న సా॥ 5.00గం॥లకు లేదా ఆలోగా చేరునట్లు పంపవలెను.
శ్రీ వి. ఉదయ భాస్కర్ రావు, అధీకృత అధికారి, మెస్సర్స్ పృథ్వి అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్, డోర్ నెం. 1-55, 4వ అంతస్తు రాజ ప్రాసాదము, మసీద్ బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్-500084. పోస్టల్ ద్వారా కలిగిన ఆలస్యములను అనుమతించరు. ఔత్సాహిక బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనుటకు పూర్వమే ఆస్తి యొక్క వివరముల గురించి వారంతటవారే క్షుణ్ణముగా తనిఖీ చేసుకోవలసిందిగా కోరడమైనది.

ఆస్తుల తనిఖీ తేది & సమయం: 21.03.2024న ఉ॥ 11.00గం॥ల నుండి సా॥ 5.00గం॥ల మధ్య

ఔత్సాహిక పాల్గొనుదారులు ఇ-వేలం అమ్మకం క్రింద ఆస్తి టైటిల్ గురించి వారంతటవారే విచారించుకొని తృప్తి చెందిన తరువాత మరియు ఇటీవలి రుణ సర్టిఫికెట్లు మరియు టైటిల్ డీడ్స్ యొక్క కాపీలు, షెడ్యూల్ ఆస్తి యొక్క తనిఖీ, గైడెన్స్, ఫిర్యాదులు, నియమ నిబంధనలు, వివరణాత్మక విచారణ కొరకు శ్రీ వి. ఉదయ భాస్కర్ రావు, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్, మొబైల్ నెం. 91-9640993395, ఆఫీస్ ల్యాండ్ లైన్ నెం. 040-41413305 (ఇ-మెయిల్ ఐడి: udayabhaskar@paras.org.in)ను సంప్రదించవలెను. ఒకవేళ వేలం షెడ్యూల్ ఏదైనా కారణంతో విఫలమైనచో SARFAESI యాక్ట్, 2002లోని నిబంధనల క్రింద ప్రైవేట్ ఒప్పందం రూపంలో ఈ నోటీసు ద్వారా వేలం క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముటకు PARAS వారికి పూర్తి హక్కులు కలవు. పైన తెలిపిన తేది మరియు ఇతర వివరములతో అమ్మకం గురించి తెలియజేస్తు మెస్సర్స్ ఎంఎస్ఆర్ మెగా బయో పవర్ లిమిటెడ్ యొక్క రుణగ్రహీత/ తనఖాదారులు/ హామీదారులకు కూడా ఇది నోటీసుగా వర్తించును.

ప్రదేశము: హైదరాబాద్ అధీకృత అధికారి
తేది: 06.03.2024 పృథ్వి అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్